ఆదివారం, తెలంగాణ
21 డిసెంబర్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# ఎర్రజెండా కంచుకోట "శాంతినగర్'...

**భూమికోసం భుక్తి కోసం పోరాడిన నేల..**
**ఏడుసార్లు సర్పంచులు గెలిచిన చరిత్ర**
**అన్ని పార్టీలు ఏకమైన... చెక్కుచెదరని క్యాడర్**
**అమరులు నేలకొరిగిన గడ్డపై**
**మరోసారి ఎగిరిన సిపిఐ జెండా**

**కోదాడ (నినాదం):** భూమికోసం ,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎన్నో ఉద్యమాలకు పురుడు పోసిన జెండా ఎర్రజెండా... కొత్త పార్టీలు ఏర్పడుతున్న, ప్రభుత్వాలు మారుతున్న ఇప్పటికీ గ్రామాలలో పేద వర్గాలకు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసేది ఎర్రజెండానే.... సమస్య వినిపిస్తే కనిపించేది ఎర్రజెండానే... కానీ ఎర్రజెండా ప్రాబల్యం తగ్గిందని ,ఇంకా ఎర్రజెండా ఎక్కడ ఉన్నది అని అంటున్న ఈ రోజుల్లో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు తమ సత్తా చాటాయి... పది స్థానాలలో గెలుపొంది... ప్రత్యర్థి పార్టీలకు సవాలు విసురుతున్నాయి.... ఇదే కోవలో ... సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ కంచుకోటపై మరోసారి సీపీఐ జెండాను ఎదలకు అద్దుకొని ఎగరేశారు శాంతినగర్ గ్రామ ప్రజలు. ....దీంతో శాంతినగర్ గ్రామం కమ్యూనిస్టులకు కంచుకోట అనే చెదరని ముద్రను వేసుకున్నది. రెండవ విడత సర్పంచ్ ఎన్నికలలో శాంతినగర్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థికి బిసి మహిళా రిజర్వేషన్ రావడంతో ఆ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ కామ్రేడ్ వాడ కొప్పుల లింగయ్య సతీమణిని ఉమా ను బరిలోకి దించారు. ప్రత్యర్థి పై 190 ఓట్ల తో ఘన విజయం సాధించి ఎర్ర జెండాకు వన్నెతెచ్చారు.





**శాంతినగర్ గ్రామంలో సిపిఐ చెరగని ముద్ర..**
గ్రామ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ అనేక పోరాటాలను నిర్వహించి, ప్రజలకు అవసరమైన సమస్యలను పరిష్కరించడంలో సీపీఐ చరిత్ర గ్రామంలో చెదరని ముద్ర ఉన్నందున ప్రజలు నేటికీ ఎర్రజెండా పక్షాన ఉంటున్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ తరుపునపోరాటాలు చేసి నిరుపేద ప్రజలకు బంజారా, పోడు భూములకు పేద ప్రజలకు అందించాలని అనేక పోరాటాలు చేసిన చరిత్ర గ్రామంలో సీపీఐకు దక్కింది. ఈ పోరాటంలోనే....శాంతినగర్ గ్రామంలో 9 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారు ఆకారపు రత్తయ్య, శెట్టి రామచంద్రయ్య, నీలం శ్రీరాములు ,సురభి వెంకటాద్రి ,నీలం సత్యనారాయణ, గరిడేపల్లి మల్లయ్య ,కరీష తిరపయ్య, అడ్లూరి వీరారెడ్డి ,అట్లూరి జానకిరామిరెడ్డి 9 మంది అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్తూపం నిర్మించి ఆవిష్కరించారు..

**శాంతినగర్ గ్రామంలో సీపీఐ ఏడుసార్లు గెలిచిన చరిత్ర..**
అనంతగిరి మండలంలోని శాంతినగర్ గ్రామాల విభజనలో భాగంగా మొదట కోదాడ ఉమ్మడి మండలంలో నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన నాటినుండి నేటి వరకు ప్రస్తుతం అనంతగిరి మండలంలో ఆ గ్రామానికి 8 సార్లు సర్పంచ్ ఎన్నికలు జరగగా.. ఒక్కసారి మినహా ఏడు సార్లు సర్పంచ్ ఎన్నికలలో సీపీఐ ఎర్రజెండాను ఎగరవేసింది. మొదటిసారి 1985లో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో పాకనాటి వెంకటరెడ్డి, రెండవసారి 1990లో కరిశ పుల్లయ్య, 1995 మూడవసారి నీలం రంగయ్య, 2000 సంవత్సరంలో కరీష బాబు, 2014 లో బద్దం పుల్లారెడ్డి, 2019లో బద్దం కృష్ణారెడ్డి, 2025లో వాడ కొప్పుల ఉమా లు గెలుపొందారు. ఎన్నికల సమయంలో సిపిఐ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టేందుకు గ్రామంలోని అన్ని పార్టీలు ఏకమైన ,చెక్కుచెదరని సిపిఐ కేడర్ తో ప్రతిసారి విజయ బహుట ఎగరవేస్తుంది...ఉద్యమ స్ఫూర్తితో గ్రామంలోని యువత సీపీఐ పక్షాన నిలబడుతూ.. గ్రామానికి ఇంకా కావలసిన సౌకర్యాల పైన అనేక ఉద్యమాలను నిర్వహిస్తూ సీపీఐ జెండాను వారి భుజాలపై మోస్తున్నారు. రాబోయే కాలంలో కూడా ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యంగా పనిచేస్తుంది...అని కామ్రేడ్లు అభిప్రాయపడుతున్నారు.

## యూరియా యాప్‌పై అవగాహన సదస్సు



**మిర్యాలగూడ డిసెంబర్ 20 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు శనివారంఅవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి & ఏడీఏ ఇన్‌చార్జి సైదా నాయక్ మాట్లాడుతూ, రైతులు యూరియాను సులభంగా మరియు త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో రైతులు తెలుసుకొని, యాప్‌లోనే బుకింగ్ చేసుకుని, సంబంధిత షాప్ వద్ద ఆధార్ కార్డు మరియు మొబైల్ ఫోన్‌తో హాజరై సులభంగా యూరియాను పొందవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా పారదర్శకత పెరుగుతుందని, యూరియా బ్లాక్ మార్కెట్‌కు అవకాశమే ఉండదని అన్నారు. యాప్ వినియోగంపై ఎలాంటి సందేహాలున్న రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా ఎరువుల డీలర్లు ఈ-పాస్ ఆధారంగా యూరియా విక్రయించాలని, రోజువారీ రికార్డులను అప్డేట్ చేస్తూ ఉండాలని, లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు సన్మానం

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



**మిర్యాలగూడ డిసెంబర్ 20( నినాదం):** బాధ్యతగా పనిచేసే గ్రామాలలో మంచి పేరు తెచ్చుకోవాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు అన్నారు. శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధి దామరచర్ల మండలంలో గల గాంధీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గానికి అదేవిధంగా అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గానికి మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్, పాలకవర్గానికి మిర్యాలగూడ మండలం భల్లు నాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గానికి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందినందున వారందరికి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎండి. యూసుఫ్, ఆంగోతు హాతిరాం నాయక్ ,ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవియా నాయక్, కొత్త మర్రెడ్డి ,కుర్ర శ్రీను నాయక్, సైదులు రెడ్డి,కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయక్ ,మాలావత్ రవీందర్ నాయక్ పెరుమాళ్ళ శ్రీనివాస్, బండి వెంకటేశ్వర్లు,ధనావత్ ప్రకాష్ నాయక్, కనిగిరి శ్రీనివాస్, ఊట్కూరి లింగారెడ్డి,సచిన్ నాయక్, రమావత్ వినోద్ నాయక్, గుండా సీతారాములు ,రమేష్ నాయక్, అనిల్ నాయక్, బుజ్జి బాబు నాయక్, గూగులోతు కిషన్ నాయక్, నాగు నాయక్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో టీడీపీ లేదనేవారికి సర్పంచ్ ఫలితాలే చెంపపెట్టు

**టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్**



**మిర్యాలగూడ డిసెంబర్ 20( నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ లేదు అనేవారికి ఇటీవల రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల్లో తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థులు గెలిచిన ఫలితాలే చెంపపెట్టు అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసం తెలంగాణ సెంటిమెంటును అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీని ఆంధ్ర పార్టీ అనే అవహేళన చేసే రాజకీయ ధృతరాష్ట్రులకు ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచి తగిన గుణపాఠం చెప్పారన్నారు. రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల స్థాయిలో బలమైన నాయకత్వం లేనప్పటికీ గట్టి పోటీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నాయకుల మాత్రమే లేరు కానీ కార్యకర్తలు పార్టీ క్యాడర్ రూపంలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలంగాణలోనూ వార్డు, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షులు వరకు కమిటీలు నియమించాలని విజ్ఞప్తి చేశారు చాలామంది కార్యకర్తలు సరైన నాయకత్వం లేక అయోమయంలో ఉన్నారని గుర్తించాలన్నారు పార్టీ కార్యక్రమాలు విధివిధానాలు తొందరలో తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఆశ భాగం వ్యక్తం చేశారు.

## మహాదేవపూర్ సర్పంచ్‌కు సన్మానం

**మహదేవపూర్ డిసెంబర్ 20, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన హసీనాబాను ను కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్ళు శాలువాతో సన్మానించారు. శనివారం కాటారం సబ్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాళ్ళు ఆమె స్వగృహానికి వచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యాభారతి పాఠశాలలో షీ టీం, భరోసా, సైబర్ క్రైమ్‌ల అవగాహన సదస్సు





**మహబూబాబాద్, డిసెంబర్ 20(నినాదం):** శనివారం జిల్లా ఎస్.పి. శభరిష్ ఆదేశాల మేరకు స్థానిక విద్యా భారతి పాఠశాల లో షి టీం, భరోసా, సైబర్ క్రైమ్ ల పై షీ టీం ఎస్ఐ సునంద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ మాట్లాడుతూ బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి, విలువలతో కూడిన జీవనవిధానంతో, క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు మరియు వివిధ సామాజిక అంశాలపై వారు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని, మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేశామని మోసం చేయడం జరుగుతుంది. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మకండి. అది సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి మహబూబాబాద్ జిల్లా పోలీసుల కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను(డ్రగ్స్) విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. మైనర్లు, లైసెన్సు లేనివారు, మద్యం తాగినవారు ఎలాంటి వాహనం నడపకూడదని, రోడ్డు ప్రమాదాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని మనందరం నివారించేందుకు కృషి చేద్దామని తెలిపారు.బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు. అలాగే యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ, మహిళలపైన జరిగే వివక్షపూరితమైన ఎలాంటి దాడులనైనా, అణచివేతలనైనా, అత్యాచారాలనైనా సహించేది లేదని అలాంటి సంఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే షి టీం నెంబర్ 8712656935 కు తెలియ జేయాలని సూచించారు.రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను, యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్-100కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. శబరీష్ సందేశాన్ని విద్యార్థులకు వినిపించారు.భరోసా దాని యొక్క విధులు మరియు ఫోక్సో చట్టం గురించి మరియు విద్యార్థులకు అర్థమయ్యేలాగా కొన్ని కేస్ స్టడీ ల గురించి వివరించారు ముఖ్యంగా చిన్నపిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్ణ వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యా భారతి విద్యాలయం కరస్పాండెంట్ తక్కెళ్లపల్లి ప్రభాకర్ , అధ్యాపక సిబ్బంది 500 మంది విద్యార్థినీ విద్యార్థులు,షి టీమ్ సిబ్బంది అరుణ పార్వతి రమేష్ , భరోసా సిబ్బంది జోష్ణ , బేబీ తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో భూగర్భ డ్రైనేజీ నిర్మించండి

**• ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు వినతిపత్రం అందజేత**

**జమ్మికుంట, డిసెంబర్ 20 (నినాదం):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 17వ వార్డు ప్రజలు భూగర్భ కాలువ నిర్మించాలని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ కి వినతి పత్రం అందజేశారు. శనివారం నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ ని కలిసిన కొత్తపల్లి వాసులు తమ సమస్యను విన్నవించారు.గత 20సం. ల క్రితం నిర్మించిన ఓపెన్ డ్రైన్ ద్వారా వరద నీళ్ళు వెళ్ళేవి , కానీ ఇప్పుడు జన నివాసాలు పెరిగి జమ్మికుంట పట్టణం లోని కృష్ణ కాలని, ఎంప్లాయిస్ కాలని, 467 ఎస్ టి కాలని మొత్తం వరద నీరు రైల్వే ట్రాక్ కిందనుండి కొత్తపల్లి 17 వ వార్డులో నుండి పోవటం ద్వారా వరద ఉధృతి పెరిగి ఇళ్లలోకి నీరు చేరిన గత పాలకులు, అధికారులు భూగర్భ నాలల పెద్దవిగా ఏర్పాటు చేయలేదని తమ ఆవేదనను తెలిపారు. అలా కాకుండా మళ్ళీ ఓపెన్ నాలను ఏర్పాటు చేస్తున్నారని దాని ద్వారా ఈగలు,దోమలు,ఏర్పడి ప్రాణాపాయ పరిస్తితి వస్తుందని వారు పేర్కొన్నారు. భూగర్భ నాల ఏర్పాటు చేస్తే వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు రాకుండా రోగాల బారినుండి ప్రజలను కాపాడాలని దూడపాక శ్రీనివాస్ అడ్వకేట్ వార్డు ప్రజలతో వినతి పత్రం ఇప్పించటం జరిగింది. దీనికి గాను ఎమ్మెల్సీ బల్మూరి తప్పక ఆ పని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం పాషా, మాలిక్ పాషా, వార్డు ప్రజలు విజయ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బల్మూరిని సన్మానించిన మడిపల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు

**జమ్మికుంట, డిసెంబర్ 20 (నినాదం):** ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గం లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపొందిన నూతన సర్పంచుల సన్మానోత్సవ కార్య కార్యక్రమం శనివారం రోజున ఇల్లందకుంట అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారాముల చంద్ర స్వాముల వారి మండపంలో జరగగా ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, శాసన మండల సభ్యులు బల్మూరి వెంకట్ ను జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, గంగారపు రఘుబాబు, అంబాల రాజు, చెన్నబోయిన రమేష్, ఒగ్గు కుమారస్వామి నాగపూరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఓగా మాంగ్యనాయక్ బాధ్యతలు



**మిర్యాలగూడ డిసెంబర్ 20 (నినాదం):** మిర్యాలగూడ మండల విద్యాధికారి ఉట్లపల్లి ఉన్నత పాఠశాల గజ్జెటెడ్ ప్రధానోపాధ్యాయులు రామవత్ మాంగ్య నాయక్ శనివారం స్థానిక మండల వనరుల కేంద్రంలో భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని,పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు.అనంతరం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయులు,వివిధ సంఘాల నాయకులు మండల విద్యాధికారినీ శాలువ,పూల దండతో సన్మానించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మంగళ,ధర్మ నాయక్,కరుణాకర్ రెడ్డి,భిక్షపతి,రాజు,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్,గుడిపాటి కోటి,వివిధ సంఘాల నాయకులు చేగొండి మురళీ యాదవ్,పుట్ల నాగేశ్వర్ రావు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 20 (నిదానం):** గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈ సోమవారం (22.12.2025) నుండి యధావిధిగా నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు .అందువల్ల జిల్లాలోని ప్రజలు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి హాజరై వారి ఫిర్యాదులను సమర్పించుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.

## నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి అందరూ ఆహ్వానితులే

**మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్**



**మునుగోడు, డిసెంబర్ 20(నినాదం):** ఈనెల 22 సోమవారం రోజున మునుగోడు గ్రామపంచాయతీ నూతన సర్పంచ్, మరియు వార్డ్ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవము జరుగుతున్నది. కాబట్టి గ్రామ ప్రజలు నాయకులు అధికారులు యువత అందరూ అధిక సంఖ్యలో పాల్గొని మమ్ములను ఆశీర్వదించి కార్యక్రమాని విజయవంతం చేయాలని కోరారు . మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్. అలాగే నా గెలుపుకు అన్ని విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఆపద సమయంలో 108 అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**నల్గొండ ప్రోగ్రాం మేనేజర్ సలీం**



**నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 20 (నినాదం):** సమయంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే 108 అంబులెన్స్ సేవలను గ్రామ ప్రజలు, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ ప్రోగ్రాం మేనేజర్ సలీం కోరారు. ఆపద కాలంలో ఆపద్బాంధవుడి గా 108 అంబులెన్స్‌లు కొత్త టెక్నాలజీతో సేవలందిస్తున్నాయని పనిచేసే సిబ్బంది టెక్నీషియన్లు పైలెట్ శిక్షణ పొంది తమ విధులను సరైన రీతిలో పేషెంట్ కి చేరువై అత్యవసర ప్రథమ చికిత్సలను అందిస్తున్నారు. ఇప్పటివరకు ప్రజలకు చేరువై ఎన్నో క్రిటికల్స్ కేసులను సమయానికి హాస్పిటల్లో చేర్పిస్తూ ఎంతో మంది ప్రాణాలను ప్రాణాలను కాపాడిన ఘనత 108 అంబులెన్స్ దే అని, ముఖ్యంగా ఈ సీజన్లో ఎక్కువగా గుండె పోటు పక్షవాతానికి సంబంధించిన కేసులను సరియైన సమయంలో స్పందించి వెంటనే గమ్యానికి చేరుకొని మోతాదు ఆక్సిజన్,ఇంజక్షన్ల ద్వారా చికిత్సను అందిస్తున్నారు. 108 అంబులెన్స్ సేవలను ప్రజలకు చేరువయ్యే విధంగా సూపర్వైజర్ మధు ఆధ్వర్యంలో నిరంతరాయంగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా సేవలందిస్తున్నటువంటి 108 సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం 21 డిసెంబర్ 2025


# ఘనంగా లయోలా అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

## లయోలా అకాడమీ 50 సంవత్సరాల వేడుకలు



**అల్వాల్, డిసెంబర్19( నినాదం) :** 1976లో స్థాపించబడి, శ్రేష్ఠత, మనస్సాక్షి, సామర్థ్యం మరియు కరుణ అనే జెస్యూట్ విలువలకు కట్టుబడి ఉన్న ప్రముఖ విద్యాసంస్థ. లోయోలా అకాడమీ, ఐదు దశాబ్దాల విద్యాపరమైన ప్రతిభ మరియు సామాజిక నిబద్ధతకు గుర్తుగా తన స్వర్ణోత్సవ వేడుకలతో ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరు కుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల క్యాబినెట్ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ (సీతక్క) విశిష్ట అతిథిగా విచ్చేశారు. డాక్టర్ కె. కేశవ రావు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (పబ్లిక్ అఫైర్స్), శ్రీ వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు, పబ్లిక్ అఫైర్స్), ఈ కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. ఈ వేడుకలు ఒక పవిత్ర ప్రార్థనా గీతంతో ప్రారంభమయ్యాయి, ఆ తర్వాత స్వాగత నృత్యం మరియు జ్యోతి ప్రజ్వలన జరిగింది, విద్యాసంస్థ యొక్క జ్ఞానం మరియు విలువల పట్ల శాశ్వత నిబద్ధతకు ప్రతీక. ప్రముఖులు స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించారు, కళాశాల పత్రిక 'లా క్రియేటివ్' ప్రత్యేక సంచికను విడుదల చేశారు మరియు విద్యా, సాంస్కృతిక శ్రేష్ఠతకు కొత్త మైలురాయి అయిన అత్యాధునిక జూబ్లీ ఆడిటోరియంను వర్చువల్‌గా ప్రారంభించారు. ఒక ఆడియో-విజువల్ ప్రజెంటేషన్ 1976 నుండి 2026 వరకు లోయోలా అకాడమీ యొక్క పరివర్తనాత్మక ప్రయాణాన్ని ప్రదర్శించింది, విద్యా రంగం, పరిశోధన మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో దాని విజయాలను హైలైట్ చేసింది.

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో, ప్రగతిశీల సమాజాన్ని తీర్చిదిద్దడంలో విద్య యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పారు మరియు దేశ నిర్మాణానికి లోయోలా అకాడమీ చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన, క్రీడలు మరియు సాంస్కృతిక రంగాలలో విశేష విజయాలు సాధించిన విశిష్ట అధ్యాపకులు మరియు విద్యార్థులను సన్మానించడం, బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. జాతీయ అంతర్జాతీయ వేదికలపై కీర్తి ప్రతిష్టలు తెచ్చిన పరిశోధన డీన్ డాక్టర్ జాకిర్ హుస్సేన్ మరియు విద్యార్థులు ప్రముఖ అవార్డు గ్రహీతలలో ఉన్నారు. బి.ఎస్సీ చదువుతున్న ఆర్మీ వింగ్ సీనియర్ అండర్ ఆఫీసర్ శ్రీ పి. విష్ణు వర్మ. డేటాసైన్స్ డేటా అనలిటికల్ ఇంజనీరింగ్. కర్తవ్య పథ్‌లో జరిగిన ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే క్యాంప్ ఆర్ డి సి 2025 కు ఆయన ఎంపికైనందుకు ఆయనను సత్కరిస్తున్నారు, సంస్థకు దేశానికి ఎంతో గర్వకారణం. శ్రీ డి. అఖిల్ రాజ్, క్యాడెట్ కెప్టెన్, నేవీ వింగ్, బి.కామ్ చదువుతున్నారు. కంప్యూటర్ అప్లికేషన్స్. అసాధారణమైన క్రమశిక్షణ నాయకత్వాన్ని ప్రదర్శించి, ఆల్ ఇండియా నౌ సైనిక్ క్యాంప్ ఏ ఐ ఎన్ ఎస్ సి 2025 లో డ్రిల్‌లో బంగారు పతకం గెలుచుకున్నందుకు ఆయనను సత్కరిస్తున్నారు. శ్రీ నిరుగొండ వర్షిత్, ఇంటర్మీడియట్ %××% సంవత్సరం, సీఈసీ విశిష్ట ఫెన్సింగ్ అథ్లెట్, ఆయన ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన 18వ ఆసియా క్యాడెట్ కప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు, అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు, శ్రీమతి జహ్రా ముఫాదాల్ దీసావాలా బిఎ మాస్ కమ్యూనికేషన్ చదువుతున్నారు. ప్రపంచంలో మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని సాధించినందుకు ఆమెను సత్కరిస్తున్నారు. గౌటి లితిషా, ఇంటర్మీడియట్ సంవత్సరం, ఎంపీసీ. ఎన్ఎంఏ16). అంతర్జాతీయ నెట్‌బాల్ క్రీడాకారిణి జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ అథ్లెట్ అయిన ఆమె హాంకాంగ్‌లో జరిగిన బౌహినియా కప్ 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది, రజత పతకాన్ని గెలుచుకుంది అత్యంత విలువైన క్రీడాకారిణి అవార్డును గెలుచుకుంది. క్రొయేషియాలో జరిగిన ఛాంపియన్‌షిప్‌లు, సంస్థకు అంతర్జాతీయ గుర్తింపుగర్వాన్ని తెచ్చిపెట్టాయి. తెలంగాణ జానపద పాట్‌పౌరి, పర్యావరణ పరిరక్షణపై నృత్య నాటకం, వైవిధ్యంలో ఏకత్వం ఆర్కెస్ట్రా వంటి సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ఉత్సాహాన్ని చేకూర్చాయి, ఇవి భారతదేశ గొప్ప వారసత్వాన్ని లయోలా యొక్క సమగ్ర విద్యా తత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆంధ్ర జెస్యూట్ ప్రావిన్స్ ప్రొవిన్షియల్ లయోలా అకాడమీ చైర్మన్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ కె.ఎ. స్టానిస్లాస్, ఆశీర్వదించారు. విలువలపై ఆధారపడిన సేవకు కట్టుబడి ఉన్న నాయకులను పెంపొందించాలనే సంస్థ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రెక్టార్ మరియు వైస్ చైర్మన్ రెవరెండ్ ఫాదర్ సిహెచ్. అమరరావు ఎస్జె, కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఎ. ఫ్రాన్సిస్ జేవియర్ ఎస్జె, ప్రిన్సిపాల్ జూనియర్ కాలేజీ రెవరెండ్ ఫాదర్ జె. విజయ్ కుమార్ ఎస్జె, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఎ.ఎం. జోసెఫ్ కుమార్ ఎస్జె, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఎం. అరుల్ జోతి ఎస్జె, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ బి. పీటర్ ఎస్జె, వైస్ ప్రిన్సిపాల్, రెవరెండ్ ఫాదర్ డాక్టర్ ఎం.ఎల్. పరీక్షల నియంత్రణాధికారి రెవరెండ్ ఫాదర్ జె. థైనీస్ ఎస్.జె. థామస్ ఎస్.జె., అగ్రి బ్లాక్ ఇన్-చార్జ్ రెవరెండ్ ఫాదర్ బి. సుధాకర్ ఎస్.జె., ట్రెజరర్ డాక్టర్ జి. అనితా మేరీ, లే వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి. సుధాకర్ రెడ్డి, జూనియర్ కళాశాల లే వైస్ ప్రిన్సిపాల్ శ్రీ జగదీష్ వారణాసి, డీన్లు, హెచ్.ఓ.డి. మరియు ఇతర ప్రొఫెసర్లు స్వర్ణోత్సవ వేడుకలో పాల్గొన్నారు. లయోలా అకాడమీ తన తదుపరి శ్రేష్ఠత అధ్యాయంలోకి అడుగుపెడుతున్నప్పుడు గర్వం, కృతజ్ఞత మరియు ప్రేరణ దినాన్ని సూచిస్తూ జాతీయ గీతంతో వేడుకలు ముగిశాయి.

**లయోలా అకాడమీ గురించి:**
1976లో స్థాపించబడిన లయోలా అకాడమీ విద్యాపరమైన కఠినత, నైతిక నిర్మాణం మరియు సామాజిక బాధ్యతకు కట్టుబడి ఉన్న జెస్యూట్ సంస్థ. ఐదు దశాబ్దాల వారసత్వంతో, ఇది దాని యుజి, పిజి మరియు జూనియర్ కళాశాల కార్యక్రమాల ద్వారా భవిష్యత్ నాయకులను రూపొందిస్తూనే ఉంది.

# కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్‌ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో విజయవంతంగా 29వ ఉచిత శిక్షణా కార్యక్రమం






**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (నినాదం) :** కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో 29వ ఉచిత శిక్షణా కార్యక్ర మాన్ని జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించారు. పరిశ్రమల్లో భద్రతా విధానాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ల్యాబొరేటరీ భద్రతా ప్రమాణాలు, ఇండస్ట్రియల్ గ్యాస్ టెస్టింగ్, ఫైర్ సేఫ్టీ, ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లపై ఈ కార్యక్రమంలో నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను దృష్టిలో ఉంచు కుని భద్రతా చర్యలను వ్యవస్థబద్ధంగా, ముందస్తుగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యులు అశోక్ పొడిశెట్టి పాల్గొని, భద్రతను కేవలం నిబంధనల పరిమితికి కాకుండా సంస్థ సంస్కృతిలో భాగంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, సంస్థ ఆస్తుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణకు మేనేజ్‌మెంట్ నాయకత్వం, ఉద్యోగుల చురుకైన భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్‌ఎస్ ప్రొఫెషనల్స్ జనరల్ సెక్రటరీ శ్రీ ఎ. సూర్య ప్రకాశ్తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీ హరి బుక్క, జి. జగదీశ్వరరావు, ఈ. తిరుపతి హాజరై పరిశ్రమలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఈహెచ్‌ఎస్ సమస్యలపై చర్చల్లో పాల్గొన్నారు. సాంకేతిక చర్చలకు, పరస్పర అభిప్రాయాల మార్పిడికి మరింత విలువను చేకూర్చింది. రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థకు చెందిన వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ ఆపరేషన్స్) ఆర్.కె.వి. నటరాజ్, బేసిక్ ఎలిమెంట్స్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్ నిస్టాలాతో పాటు వారి సంస్థల అంశ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని, పరిశ్రమల అనుభవాల ఆధారంగా ప్రాయోగిక అంశాలను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 80కి పైగా కంపెనీలకు చెందిన ఈహెచ్‌ఎస్, పర్యావరణ నిపుణులు, ల్యాబొరేటరీ సిబ్బంది, సీనియర్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, ఎస్ సి ఎం, హెచ్ ఆర్ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు, పర్యావరణం, సంస్థల ఆస్తుల రక్షణలో సమూహ బాధ్యత అత్యంత కీలకమని బలమైన సందేశంతో కార్యక్రమం ముగిసింది. పరిశ్రమల్లో ఈహెచ్‌ఎస్ ఉత్తమతను ప్రోత్సహించే విశ్వసనీయమైన, నమ్మదగిన, ప్రభావవంతమైన వేదికగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్‌ఎస్ ప్రొఫెషనల్స్ తన పాత్రను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా కౌన్సిల్ ఆఫ్ ఈహెచ్‌ఎస్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు తపస్ సహా మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా సి ఈ పి ప్రయాణం విజయవంతంగా కొనసాగడానికి సహకరించిన పరిశ్రమలు, ఫ్యాకల్టీలు, అంశ నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, సి ఈ పి లక్ష్యాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం అవసరమని వివరించారు.

# విద్యార్థుల దశలో ఇంటర్మీడియట్ అత్యంత కీలకము

## భాగ్యరతి విద్యాసంస్థల యాజమాన్యం







**కుత్బుల్లాపూర్, డిసెంబర్20 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని భాగ్యరధి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాపకులు, మేనేజ్‌మెంట్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఫ్రెషర్స్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, ఈ రెండు సంవత్సరాలు వారి భవిష్యత్తుకు పునాది వేసే కాలమని మేనేజ్‌మెంట్ ప్రతినిధులు తెలిపారు. విద్య అంటే కేవలం మార్కులు మాత్రమే కాదని, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలే నిజమైన విద్య అని పేర్కొన్నారు. భాగ్యరధి విద్యాసంస్థలు విద్యార్థుల చదువుతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యరాధి విద్యాసంస్థల చైర్మన్ నెవలి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించారు. నీట్ ( నీట్ ) పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు రూ.50,000/- నగదు బహుమతి, అలాగే ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీటు సాధించిన విద్యార్థులకు రూ.25,000/- నగదు ప్రోత్సాహకం భాగ్యరాధి విద్యాసంస్థల మేనేజ్‌మెంట్ అందిస్తుందని తెలిపారు. ఈ నిర్ణయం విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జూనియర్స్‌కు ఆదర్శంగా నిలవాలని, తమ ప్రవర్తన, క్రమశిక్షణ, విజయాల ద్వారా వారికి మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. జూనియర్స్‌కు స్నేహితులుగా, ప్రేరణగా నిలవాలని కోరారు. ఈ గెట్ టుగెదర్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు ఒక కుటుంబంలా కలిసి సంతోషాన్ని పంచుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. బీజేపీ నాయకులు ఆకుల సతీష్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, లక్ష్య నిర్ధారణ అలవాటు చేసుకోవాలని, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే నిరంతర కృషి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్ , సొంటిరెడ్డి పున్నా రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రంగు వెంకట్, దుర్గా రావు, నాగబాబు,కల్కి మూర్తి, సీనియర్ జర్నలిస్టులు పాల్గొని విద్యార్థులకు విలువైన సందేశాలు అందించారు. భాగ్యరధి విద్యాసంస్థల డైరెక్టర్లు గంధం రమేష్ బాబు, కూచిపూడి రామకృష్ణ, నల్ల జై శంకర్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థుల విజయంలో మేనేజ్‌మెంట్ ఎప్పుడూ భాగస్వామిగా ఉంటుందని, ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థిని ప్రోత్సహించడం భాగ్యరధి సంస్థల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు భాగ్యరధి విద్యాసంస్థల మేనేజ్‌మెంట్ అభినందనలు తెలిపింది. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా, ఉత్సాహభరితంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు



**అల్వాల్, డిసెంబర్ 19 (నినాదం) :** ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడికి ప్రత్యేక అలంకరణ. ధనుర్మాసంలో మొదటి శనివారం సందర్భంగా ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని మూలవి రాట్ స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చ కులు ముడుంబై వేంకట రమణా చార్యులు. ఉదయం 5 : 30 నిమిషాలకు తిరుప్పావై సేవ, ఆరగింపు, శాత్తుమొరై, తీర్థప్రసాద గోష్ఠి తదితర పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ధనుర్మాసములో మొదటి శనివారం కావడంతో భక్తులు పెద్దఎత్తున స్వామివారి దర్శించుకున్నారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం సందర్భంగా మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశామని అన్నారు. ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంస్కృతి స్కూల్లో ఘనంగా గ్రాండ్‌పేరెంట్స్ డేలి




**చేవెళ్ల డిసెంబర్ 20(నినాదం):** తాతమ్మలు, నానమ్మల విలువను పిల్లలకు తెలియజేయడమే లక్ష్యంగా చేవెళ్ల పామేన వార్డులోని సంస్కృతి స్కూల్లో గ్రాండ్‌పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తాతమ్మలు, నానమ్మలతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్.జె.డి



**జమ్మికుంట, డిసెంబర్ 20 (నినాదం) :** హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలను వరంగల్ ఆర్జేడి కె.సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో గల గణిత ల్యాబ్ ను బోధనా సామాగ్రిని విద్యార్థినీ, విద్యార్థుల కృత్యాలను (ఆక్టివిటీ) తయారుచేసిన టి.ఎల్.ఎం.(బోధన సామాగ్రిని) ప్రత్యేకంగా తిలకించారు. విద్యార్థులు తయారుచేసిన గణిత బోధన సామాగ్రిని చూసి విద్యార్థుల ప్రతిభా పాఠవాలను ఆర్.జె.డి గుర్తించి అబ్బుర పోయారు. సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశ బోధన పరిశీలించారు. నెల వారీ విషయ ప్రణాళికలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబుకు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విధిగా లైబ్రరీ (గ్రంథాలయం) ని విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా సూచన చేశారు. విధిగా ఒక గంట సమయాన్ని గ్రంథాలయంలోని పుస్తకాలను విద్యార్థులు పఠించే విధంగా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గణితం సబ్జెక్టు లో ఖాన్ అకాడమీకి అనుగుణంగా విద్యా లక్ష్యాలను సాధించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికమైన ఆహారం మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించే విధంగా చూడాలని తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రత వాతావరణంలో ఉండే విధంగా చూడాలని సిబ్బంది కి తగు సూచనలు చేశారు. రిజిస్టర్లు, రికార్డులు తనిఖీ చేస్తూ ఉపాధ్యాయుల పనితీరు పై ఆర్.జె.డి. వరంగల్ కె.సత్యనారాయణ రెడ్డి సంతృప్తి చెందారు.

# పిల్లలకు సమతుల ఆహారాన్ని అందివ్వాలి

## వరంగల్ ఆర్ జె డి కె.సత్యనారాయణ రెడ్డి




**జమ్మికుంట డిసెంబర్ 20 (నినాదం) :** జమ్మికుంట మండలములోని కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె. సత్యనారాయణ రెడ్డి శనివారం సందర్శించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల గోడలపై వేసిన జాతీయ నాయకుల బొమ్మలను ఆసక్తిగా గమనించి చిత్రాలు వేసిన ఆర్ట్ టీచర్ శ్రీమన్నారాయణను అభినందించారు .8 వ తరగతి ఫిజిక్స్ , పదవ తరగతి మ్యాథ్స్ పాఠ్య బోధనను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాటాడుతూ రోజా పాఠశాలకు రావాలని , ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధతో వినాలని , అందరూ బాగా చదువుకొని పదవ తరగులో మంచి మార్కులతో పాస్ కావడమే కాక జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలిని సూచించారు. అనంతరం పాఠశాలలో జరిగిన పేటీఎం (పేరెంట్ టీచర్ మీటింగ్) లో హాజరయారు. తల్లిదండులతో మాట్లాడుతూ పిల్లలకు సమతుల ఆహారాన్ని ఇవ్వాలని ఫైబర్, కార్బోహైడేట్స్, ఫ్యాట్స్ ఆహారంలో తగిన పాళ్లలో ఉండే విధంగా చూడాలని. ఆరోగ్యంగా 'పిల్లలు ఉంటేనే మంచిగా చదువుతారని అన్నారు. అలాగే విద్యార్థులకు చదువుకునే వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలని, ప్రతి నిత్యం పిల్లలను పరిశీలించాలని, వీరికి తగిన ప్రోత్సాహం ఇవ్వాలని,మీటింగ్ కు తప్పని సరిగా హజరవాలని అన్నారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది తల్లిదండ్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ఖ%. శ్రీనివాస్ రెడ్డిగారితో పాటు ఉపాధాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# కొత్తకొండ జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

## జాతరలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి కలెక్టర్ స్నేహ శబరీష్



**భీమదేవరపల్లి, డిసెంబర్ 20 (నినాదం):** ప్రతి సంవత్సరం జనవరి నెలలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆలయ ఈవో కిషన్‌రావుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని, అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే భక్తుల భద్రత దృష్ట్యా పోలీస్ ఉన్నతాధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్తకొండ జాతరను ప్రశాంత వాతావరణంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు.



# సహకార కేంద్ర బ్యాంకు పర్సన్ ఇన్ ఛార్జిగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్




**కరీంనగర్, డిసెంబర్ 20(నినాదం) :** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పర్సన్ ఇన్ చార్జిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఉన్న పాలకవర్గాలను రద్దు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో కేడీసీసీబీ పర్సన్ ఇన్చార్జిగా జిల్లా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. సిఈఓ సత్యనారాయణ, పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆదివారం, తెలంగాణ
21 డిసెంబర్ 2025
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## నాయకులకు దిశ నిర్దేశం చేసిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 20 (నినాదం):** మణికొండలో బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ఆధ్వర్యంలో శనివారం నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ యువ నాయకుడు రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాయకులకు ,కార్యకర్తలకు అభిమానులకు దిశ నిర్దేశం చేశారు.మణికొండ మున్సిపాలిటీ ప్రస్తుతానికి రెండు డివిజన్ లుగా విడిపోయి, రాబోయే రోజుల్లో మూడు , నాలుగు డివిజనులు అయ్యే అవకాశాలు ఉన్నాయని అందరూ కలసి కట్టుగా ముందుకు సాగుతూ గులాబీ జెండా ఎగుర వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికలల్లో డబ్బులకు లొంగకుండా, పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసిన వారికే అవకాశాలు ఉంటాయని ఆయన తెలియజేశారు. పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీలు మారే వారిని అసలు ప్రోత్సహించమని , ప్రస్తుత శాసన సభ్యుడు ఏ పార్టీలో మనుగడ కొనసాగిస్తున్నాడో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల అభిప్రాయాలను వ్యక్తపరుస్తూ, గత మున్సిపాలిటీ ఎన్నికలలో నాయకత్వ లోపంవలన ఎవరికి వారే ఏమునా తీరే అన్న చందాన 20 వార్డులు మనవే అనుకోని సామూహిక పట్టుదలతో పోటీ చేయని కారణముగా, మన వాళ్ళు మన వాళ్ళనే ఓడించడం జరిగినది. అట్లా కాకుండా రాబోయే ఎన్నికలలో మనస్పర్థలకు తావు లేకుండా కలసి కట్టుగా పనిచేస్తూ విజయం సాధించాలన్నారు. పార్టీ నాయకుడు చిన్నపాగ హుస్సేన్ దేవరకద్ర నియోజకవర్గ అడ్డాకుల మండలం ముత్యాలం పల్లి గ్రామ నాలుగో వార్డ్ మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకో బడినందుకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్ ధనరాజ్ ,ఉపేందర్ రెడ్డి, రూపా రెడ్డి , నరేందర్, నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## బుకింగ్ యాప్‌తో రైతులు సులభంగా ఎరువులు పొందండి..!



**పాలేరు, డిసెంబర్ 20 (నినాదం):** నేలకొండపల్లి మండలం రైతులు ఎరువుల దుకాణాల వద్ద వేసి ఉండకుండా బుకింగ్ యాప్ ద్వారా సులభంగా పొందాలని కట్టుకాసారాం వ్యవసాయ విస్తీరణాధికారి బీ.శిరిష సూచించారు. మండలం లోని కట్టుకాసారం లో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. బుకింగ్ యాప్ ఎలా చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. యూరియా బుకింగ్ యాప్ ఈ నెల 20 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు లోకి వస్తుందని ఆమె తెలిపారు. రైతులు యాప్ ద్వారా యూరియా ను బుక్ చేసుకోవాలని సూచించారు.రైతులకు యూరియా బుకింగ్ చేసిన వెంటనే బుకింగ్ ఐడీ నెంబర్ అందుతుందని అన్నారు.ఐడీ నెంబర్ తో పాటు పాసు పుస్తకం. ఆధార్ కార్డు తీసుకుని మరుసటి రోజు లోపు బుక్ చేసుకోవాలని సూచించారు.రైతులకు యూరియా బుకింగ్ చేసిన వెంటనే బుకింగ్ ఐడీ నెంబర్ అందుతుందని అన్నారు.ఐడీ నెంబర్ తో పాటు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని మరుసటి రోజు లోపు డీలర్ వద్ద యూరియా కొనుగోలు చేయవచ్చునని అన్నారు.రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు అరవింద్రావు,రామాచారి, దామోదర్రావు,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం నిర్లక్ష్యం

### టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్రావు..!



**పాలేరు, డిసెంబర్ 20 (నినాదం):** నేలకొండపల్లి మండలం దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు ఆరోపించారు. నేలకొండపల్లి,మండలం లోని కొత్తకొత్తూరు లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అన్ని రంగాలలో దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతి తల్లి ప్రేమ వల్లిస్తుందని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో మారుమూల గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం కూడ కల్పించటం లేదని అన్నారు. కొత్తగూడెం-కోవ్వూరు రైల్వే లైన్ నేటి వరకు పూర్తి చేయలేదని అగ్రహాం వ్యక్తం చేశారు.కొవ్వూరు-భద్రాచలం రోడ్ 140 కి.మీ. నూతన బ్రాడ్ గేజ్' 2008-2010 బడ్జెట్ లో మంజూరైనప్పటికీ నిర్మాణంలో నిర్లక్ష్యం తగదని ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల పట్ల కేంద్ర పాలకులకు వున్న శ్రద్ధ అర్థమవుతుందని అన్నారు. పెండింగ్ రైల్వే లైన్ పూర్తి చేయాలని,సంబంధిత కేంద్ర మంత్రి తో పాటు,రెండు రాష్ట్రాల,ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాయటంతో పాటు క్షేత్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే విధంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో టీజేఎస్ మద్దతు తో విజయం సాధించిన నూతన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పై టీజేఎస్ గ్రామాల వారీగా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు,బీ.రాజేందర్ నాయక్,తీగ రాములు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన తప్పని సరి..!



**పాలేరు, డిసెంబర్ 20 (నినాదం):** నేలకొండపల్లి మండలం రైతులకు బుకింగ్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండలంలోని చెరువుమాధారంలో శనివారం రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.బుకింగ్ యాప్ ఎలా చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు.సాగు చేసిన పంటలకు సరిపడా యూరియా సకాలంలో అందించే లక్ష్యంతో ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. యూరియా బుకింగ్ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలు లోకి తెస్తుందని ఆమె తెలిపారు.రైతులు యాప్ ద్వారా యూరియా ను బుక్ చేసుకోవాలని సూచించారు.రైతులకు యూరియా బుకింగ్ చేసిన వెంటనే బుకింగ్ ఐడీ నెంబర్ అందుతుందని అన్నారు.ఐడీ నెంబర్ తో పాటు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకుని మరుసటి రోజు లోపు డీలర్ వద్ద యూరియా కొనుగోలు.చేయవచ్చునని అన్నారు.రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొను "గోల్ మాల్"పై విచారణ చేపట్టాలి

### మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 20 (నినాదం):** ధర్మపురి మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసే క్రమంలో భారీ మోసం జరిగిందని మాజీ డీసీఎంఎస్ చైర్మన్, బీఆర్ఎస్ నేత శ్రీకాంత్ రెడ్డి ఆరోపణలు చేశారు. శనివారం ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామంలో రైతులు పండించిన సన్నరకం వడ్లను సొసైటీ అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై దొడ్డు రకం ధాన్యం కింద రికార్డుల్లో నమోదు చేసి రైతులను మోసం చేశారని ఆరోపించారు. సన్న వడ్లకు ప్రభుత్వం మద్దతు ధర రూ.2380తో పాటు రూ.500 బోనస్ ఇస్తుండగా రైతుల వద్దకు వెళ్లిన దళారీలు ,అధికారులతో కుమ్మక్కై 'ప్రభుత్వ ధర కంటే రూ.100 అదనంగా ఇస్తామని రైతుల వద్దనుండి సన్నరకం వడ్లను కొనుగోలు చేసి ప్రభుత్వ రికార్డుల్లో దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు నమోదు చేయడమే కాకుండా రైతువద్దనుండి కొనుగోలు చేసిన ధాన్యానికంటే 25 శాతం అధికంగా రికార్డుల్లో నమోదు చేశారని ఆరోపించారు.నవంబర్ 23 ముందు దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ స్వయంగా తనిఖీలు నిర్వహించగా ఈ మోసం వెలుగు చూసిందన్నారు.. రికార్డుల్లో అవకతవకలు , ధాన్య సేకరణలో మోసం జరిగిందని గుర్తించిన అధికారులు కేవలం షోకాజ్ నోటీసులు జారీచేసి చేతులు దులుపుకున్నారని ఎందుకు పోలీస్ కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. 100 క్వింటాళ్ల ధాన్యం సేకరించిన చోట 125 క్వింటాళ్లు సేకరించినట్లు రికార్డుల్లో చూపించడం ఒక నేరమైతే, 25 శాతం ప్రభుత్వంపై అదనపు భారాన్ని మోపడం మరొక నేరమన్నారు. అధికంగా రికార్డుల్లో చూపిన 25 శాతానికి ప్రభుత్వ పరంగా సమకూర్చే గన్ని సంచులు, హమాలీ, ట్రాన్స్పోర్ట్ , కమీషన్ తదితర అంశాలపై అదనపు వ్యయం చేయాల్సి ఉంటుందని అది ప్రభుత్వానికి పెద్ద భారమవుతుందన్నారు. సన్న రకం ధాన్యానికి బయట 3100 క్వింటాల్కు ధర పలుకుతుండగా అధికారులతో కుమ్మక్కై దళారీలు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం ఇచ్చే ధరనే ఇస్తున్నారు. ఒక క్వింటల్ ధాన్యానికి 200 రూపాయల చొప్పున దళారులు మధ్యవర్తులు లాభం పొందుతున్నారని ఆరోపణలు గుప్పించారు. ఇది కేవలం చిన్న తప్పిదం కాదని, పెద్ద మోసం అని అన్నారు. గత ప్రభుత్వాలలో ఎమ్మెల్యేలుగా మంత్రులుగా పనిచేసిన ఎవరూ కూడా ఇలాంటి మోసాలను సమర్థించిన సందర్భాలు లేవని ప్రస్తుతం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి సమక్షంలో ఈ మోసానికి కారణమైన వారిని పార్టీలో చేర్చుకోవడం వలన ప్రజల్లో మరింత అనుమానాలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఏ గ్రామంలో ఏ రకమైన ధాన్యాన్ని రైతులు పండించారో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి రాజకీయాలకతీతంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని సొసైటీల్లో ప్రత్యేక అధికారిని నియమించి రికార్డుల్ని పూర్తిగా తనిఖీ చేయించాలని డిమాండ్ చేశారు. రైతుల విషయంలో భవిష్యత్తులో మరెవరు మోసానికి పాల్పడకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా స్థానిక మంత్రి చర్యలు చేపట్టాలని భారత రాష్ట్ర సమితి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్ పట్టణ కన్వీనర్ బండారి రంజిత్ నాయకులు శ్యాంసుందర్ ఉద్నాల మల్లేశం సంగి శేఖర్ కార్యకర్తలు పాల్గొన్నారు

## వెన్నుపోటు దారుల వల్లే

# కాంగ్రెస్ ఓటమి

**పాలేరు, డిసెంబర్ 20 (నినాదం):** నేలకొండపల్లి పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ లో వెన్నుపోటు దారుల వలన కాంగ్రెస్ చాలా చోట్ల ఓటమి పాలైంది.పక్కాగా గెలిచే స్థానాలలో హస్తం నాయకులే బీఆర్ఎస్ కు సహకరించటం వలనే ఓటమి పాలైయ్యనట్లు పలువురు అభ్యర్థులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**ఓటమిపై కాంగ్రెస్ పెద్దలు పోస్టుమార్టమ్**

నిర్వహిస్తున్నారు.పాలేరు నియోజకవర్గంలో ముఖ్యంగా నేలకొండపల్లి మండలం లో కాంగ్రెస్ లో అసమ్మతి నాయకులు తీరని నష్టం చేశారు.1952 లో ఏర్పడిన నేలకొండపల్లి మేజర్ పంచాయతి రెండుపర్యాలు,మినహా. మిగతా పర్యాయాలు మొత్తం కాంగ్రెస్ కైవసం చేసుకుంది.కాంగ్రెస్ పార్టీ విద్యావంతురాలు ను బరిలోకి దింపింది.బారీ మెజా ర్టీతో గెలవాల్సిన అభ్యర్థి పసుపులేటి శ్రీలత ను కాంగ్రెస్ నాయకత్వం దగ్గర ఉండి ఓడించనట్లు గా చెప్పుకుంటున్నారు. కానీ స్థానిక కాంగ్రెస్ నాయకులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించటం తో చేతు లారా మేజర్ పంచాయతీ ని చేజారుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో నాయకత్వం లోపం స్పష్టంగా కనిపిస్తుంది. కనీసం వార్డులలో వేసిన రెబల్స్ ను కూడ ఉపసంహరించుకోలేకపోవటం చాలా నష్టం చేసింది. కాంగ్రెస్ లో కార్యకర్తలు ఎక్కువైయ్యారని చర్చ జోరుగా సాగుతుంది. వ్యాపారం చేసుకునే వారిని ఒప్పించి.రంగం లోకి దింపి భారీగా ఖర్చు చేయించారు. కేవలం స్థానిక కాంగ్రెస్ లో సమన్వయం లేకనే మేజర్ పంచాయతీ కి కోల్పోయారు.నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో నాలుగు వార్డులలో రెబల్స్ బరిలో ఉండటంతో పంచాయతీ పోలింగ్ లో కోలుకోలేని దెబ్బతీసింది. మరికొంత మంది లో

పాయికారిగా ఒప్పందం చేసుకోవటం వలన కూడ నష్టం బాగానే జరిగింది. ముఖ్య నాయకులు మద్య వర్గపోరు సైతం గెలుపు ఫలితాల,పై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. చెరువుమాధారం, రాజేశ్వరపురం, కోనాయిగూడెం గ్రామాలలో చాలా వరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు క్రాస్ ఓటింగ్ కు పాల్పడినట్లు సమాచారం. పార్టీ నాయకులు అభ్యర్థి వెంటేఉండి.అవకతవక్కలు గా మారారని ఓటమి చెందిన అభ్యర్థులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది.పలు చోట్ల వార్డులకు తమకు వేయించుకుని.సర్పంచ్ ఓట్ల ను క్రాస్ చేయించారని




తెలిపినట్టు,సమాచారం. మరి కొంత మంది ఉప సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ ను తాకట్టు పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మొత్తం మీద రెబల్స్.కోవర్టుల వలన కాంగ్రెస్ పై ప్రభావం చూపిందని నాయకులు పేర్కొంటున్నారు.

**ఫలితాలపై అధిష్టానం ఆరా...**

పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ లో చోటు చేసుకున్న పరిస్థితుల పై అదిష్టానం పై ఆరా తీస్తున్నారు.వెన్నుపోటు దారులను గుర్తించినట్లు సమాచారం.గ్రామాల వారీగా,కుట్రదారులు నమ్మకంద్రోహుల జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం.నేలకొండపల్లి మండలంలోని నేలకొండపల్లి,

కోనాయిగూడెం,చెరువుమాధారం,రాజేశ్వరపురం తదితర గ్రామాలలో జరిగిన తప్పిదాలకు పాల్పడ్డ,వారి పై చర్యలు తీసుకు నేందుకు రిపోర్టు సిద్ధం చేసినట్లు సమాచారం.మొత్తం మీద కాంగ్రెస్ గెలిచే చోట వెన్నుపోటు వలన ఓటమి పాలు కావటం పై మంత్రి సీరియస్,స్ ఉన్నట్లు తెలుస్తుంది.మండల పరిషత్,జడ్పీటీసీ ఎన్నికల లో ఇలాంటి తప్పిందాలు జరగకుండా కుట్రదారుల పై చర్యలు తీసుకోవాలని పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు. అదిష్టానం,ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సిందే మరి.

## పాడె మోసి కన్నీటి వీడ్కోలు..!





**పాలేరు, డిసెంబర్ 20 (నినాదం):** కూసుమంచి,రాజకీయం అంటే కేవలం పదవులు. అధికార దర్పం మాత్రమే కాదు.అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ.తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది.శనివారం పాలేరు లో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.

**అధికార హోదా మరచి..**

అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు.తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని,అభిమానాన్ని చాటుకున్నారు.ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా,తన అనుచరుడి కోసం పాడే పట్టి.కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.

**పాలేరు శోకసంద్రం..**

సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది.వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి.పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది,అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది...




- బాధ్యతతో విధులు నిర్వహించాలి
- డి.సి.హెచ్.ఎస్. డా. జి.రవిబాబు
- 40 మంది జిఎన్ఎం కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులకు క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగావకాశాలు
- మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.ఎల్.కాంతారావు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్20(నినాదం):** భద్రాచలం పట్టణంలోని మారుతీ నర్సింగ్ కళాశాలలో నేడు థ్యాంక్స్ గివింగ్, ఫేర్వెల్ కార్యక్రమాన్ని జిఎన్ఎం నర్సింగ్ విద్యార్థినులు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి జిల్లా కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డా. జి. రవిబాబు ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా డా. జి.రవిబాబు మాట్లాడుతూ.. నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైందని, అంకిత భావంతో విధులు నిర్వహించాలని తెలిపినారు. అనంతరం కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ.. జిఎన్ఎం పూర్తి చేసిన 40



మంది విద్యార్థులకు ప్రఖ్యాతి చెందిన భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్, వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్లో క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపినారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థినులు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో నైపుణ్యత పెంచుకుని, విదేశాల్లో సైతం ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించినారు. అనంతరం ఎంపికకు తోడ్పడిన అధ్యాపకులను అభినందించినారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మేము మారుమూల గ్రామాలలో చదివి అతి పేద కుటుంబాల నుండి వచ్చామని, నేడు కార్పోరేట్ హాస్పిటల్స్లో ఉద్యోగ అవకాశం కల్పించిన కళాశాల యాజమాన్యం వారికి మరియు భాస్కర మెడికల్ కాలేజ్ ఆఫ్ హాస్పిటల్ మరియు వెల్నెస్ హాస్పిటల్ హైదరాబాద్ మేనేజ్మెంట్లకు ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డా. బి. సుబ్బరాజు, డా.యం.వి.కోటిరెడ్డి, ఎస్.ఎన్.వి.రామారావు, డా ఆర్, చైతన్య, డ. పి.రాజశేఖర్, డా. జి.వి.వి. సుదర్శన్రావు, డా. వి. జయ భారతి, డా. వై. రాజశేఖర్ రెడ్డి, మారుతి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలే పురస్కారాల కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 20 (నినాదం) :** బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జనవరి 10న నిర్వహించే సావిత్రిబాయి పూలే పురస్కారాల కరపత్రాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే పేరిట అవార్డు ను స్థాపించి మహిళా ఉద్యోగ ఉపాధ్యాయులు 10 సంవత్సరాలుగా అవార్డ్ ను ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడ వేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర ను పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశం గా చేర్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు, కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, కోశాధికారి డి రాజు, సలహాదారులు రమణ స్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో ఖాతాలో మరో సర్పంచ్

**పార్టీలో చేరిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి**

**కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని**





**కొత్తగూడెం, డిసెంబర్20(నినాదం) :** కోడిపుంజుల వాగు నూతన సర్పంచ్ అజ్మీర మహేశ్వరి శ్రీనివాస్ శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సిపిఐ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాజాగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కోడిపుంజుల వాగు సర్పంచ్ మహేశ్వరి సిపిఐలో చేరారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గ్రామపంచాయతీ పాలన ముందుకు సాగాలని, రాగద్వేషాలకు తావు లేకుండా పారదర్శకతతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పేదల పక్షాన అనునిత్యం పోరాడే సిపిఐ కుటుంబం లోకి రావడం అభినందనీయం అనీ, ప్రజల పక్షాన చేపట్టే ప్రతి మంచి కార్యక్రమం వెనుక సిపిఐ అండదండలు ఉంటాయని అన్నారు.

మహేశ్వరి చేరికతో స్థానిక సంస్థల్లో మరింత బలం పెరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశం శెట్టి పూర్ణచంద్రరావు, అజ్మీర రాములు నాయక్, బాదావత్ వెంకటరామ్, బాదా వత్ రాములు బాదా వత్ రాంజీ, గూగులోత్ రాములు, బాదావత్ లక్పతి, బానోత్ చందు అజ్మీరా బాలు, అజ్మీర కృష్ణ, తేజవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికలలో బల్దియాపై బిజెపి జెండా ఎగరవేస్తాం



**శక్తి కేంద్ర ఇన్చార్జ్ దొంతు రవి**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 20 (నినాదం) :** రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పై బీజేపీ జెండా ఎగరేలా పోలింగ్ అధ్యక్షులు కష్టపడి పని చేయాలని 21వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జీ జిల్లా దొంతుల రవి అన్నారు. పోలింగ్ బూత్ ల, డివిజన్ కన్వీనర్ దోదొల్ల గిరిబాబు అధ్యర్యంలో నూతన పోలింగ్ బూత్ అధ్యక్షులను, పోలింగ్ బూత్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలవడానికి పోలింగ్ స్థాయి కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేశారని అదే స్ఫూర్తితో కార్పొరేషన్ ఎన్నికలలో బల్దియాపై బీజేపీ జెండా ఎగరవేయాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం కొరకు కార్యకర్తల సమీకరణ మొదలైందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని అన్నారు. బూత్ అధ్యక్షులుగా సతీష్, ప్రసాద్, బొబ్బిలి మహేష్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, అనిల్ కుమార్ అధ్యక్షులుగా జనరల్ సెక్రటరీ సుధీర్ శ్రీధర్ సెక్రెటరీగా నియమితుల య్యారని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి మనుగడపై కుట్రలకు తెర లేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**టిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం**

**సింగరేణి సంస్థ నిర్వీర్యానికి శ్రీకారం**

**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్)**



మణుగూరు డిసెంబర్ 20 (నినాదం): తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి కాలరీస్ 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి పై రాష్ట్ర ప్రభుత్వం కుట్రాలకు తెర లేపిందని, బి ఎం ఎస్ అనుబంధ సంస్థ ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్ ఆరోపించారు. శనివారం మణుగూరు బిఎంఎస్ కార్యాలయంలో మణుగూరు ఏరియా ఉపాధ్యక్షుడు కిషన్ అధ్యక్షతన జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. సింగరేణి మనుగడపై రాష్ట్ర ప్రభుత్వము టిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే నడుస్తుందని సింగరేణి సమస్యను నిర్వీర్యమం చేసేందుకు శ్రీకారం చుట్టిందని ఆయన ఆరోపించారు. అలాగే జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు మణుగూరు పీకే ఓసి టు డీప్ ఎక్స్టెన్షన్ బొగ్గు గనులను అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సంస్థను బలహీనపరిచేందుకు భారీ కుట్రాలకు తెర లేపిందని ఆరోపించారు. మణుగూరు ఏరియాలో పీకే ఓసి టు డీప్ సైట్స్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ విషయంలో సింగరేణిని పక్కనపెట్టి జెన్కో ముందు పెట్టి ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయటం సింగరేణి మనుగడిపై జరుగుతున్న ప్రత్యక్ష దాడిగా ఆయన అభివర్ణించారు. గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్ ను జెన్కో పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడం వలన సింగరేణి వేల కోట్ల రూపాయలు ఆర్థిక నష్టం జరిగిందని ఈ విషయం అంత కార్మికులకు తెలిసిందేనని ఆయన స్పష్టం చేశారు. ఇదే విధానాన్ని ఇప్పుడు మణుగూరు పీకే ఓసి టు డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ కోల్డ్ బ్లాక్ పై కూడా అమలు చేయాలని ప్రయత్నించడం కార్మికులను పొట్ట కొట్టడమేనని ఆయన ఆరోపించారు. ఇది ఇలా ఉంటే సింగరేణి పరిరక్షణ పేరుతో ఏఐటీయూసీ, ఐ ఎన్ టి వి సి సంఘాలు ఐక్య పోరాటాలు అంటూ ఈ విధానాలు కొత్త నాటకాలకు తెర లేపుతున్నాయనిఆయన పేర్కొన్నారు. ఐక్య పోరాటాలంటూ కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసగించడమేనని అని ఆరోపించాడు. ఎన్నికల సమయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను మెడలో ఉంచి బొగ్గు గనుక సాధిస్తామని ప్రగల్బాలు పలికిన ఈ సంఘాలు అధికారం చేజిక్కిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో ఏకమైనట్లు ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కోల్డ్ బెల్ట్ ప్రాంతాల్లో అని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సిపిఐ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికిని సింగరేణి కిన్యాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన ఆరోపించారు. మణుగూరు పీకే ఓసి ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాక్ ను సింగరేణికి వేలంపాట ద్వారా కేటాయించేందుకు వెంటనే అనుమతి మంజూరు చేయాలని జెన్కో వేలంపాటలో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి మనుగడపై కార్మిక సంఘాలు రాజీ పడితే తీవ్ర ఉద్యమాలు తప్పవని ఈ సమావేశంలో సందర్భంగా హెచ్చరించారు. సింగరేణి సంస్థను నాశనం చేసి ఏ ప్రయత్నాన్ని అయినా బిఎంఎస్ సహించదని అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు చీఫ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, పి నరేష్, రాంబాబు శివకుమార్ పుల్లారావు తిరుపతయ్య మహేష్ రంజిత్ సత్యనారాయణ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గోవర్ధనగిరి 3 వార్డ్ మెంబర్‌గా గొర్ల రమేష్ యాదవ్ గెలుపు



**హుస్నాబాద్ డిసెంబర్ 20 నినాదం :** సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో మూడో విడత ఎన్నికల్లో 3 వార్డ్ మెంబర్గా గొర్ల రమేష్ యాదవ్ విజయం సాధించాడు. చిన్న వయసులో ప్రజల సేవకై నేనున్న అంటూ ముందుకు వచ్చి గోవర్ధనగిరి 3 వార్డ్ మెంబర్గా విజయం సాధించాడు. 3 వార్డ్ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా పని చేస్తా.

**వుయ్యూరి ద్రాక్షపతి**



**ఖమ్మం, డిసెంబర్ 20(నినాదం):** స్థానిక ప్రజానీకం ఇచ్చిన తీర్పు ఆనందంగా ఉందని, నా ఈ పదవీకాలంలో గ్రామ అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తానని నూతన సర్పంచ్ గా ఎన్నికైన ద్రాక్ష వతి వెంకట్ నారాయణ అన్నారు. శనివారం ఆమె తన నివాసంలో మాట్లాడుతూ తమ కుటుంబ%శీ% ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నో సేవలు చేసిందని అన్నారు. నా భర్త వెంకట్ నారాయణ గతంలో ఉప సర్పంచ్ గా పనిచేసి అనేక సేవా కార్యక్రమంలో చేపట్టడం జరిగిందని అన్నారు. వాటిని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ పదవి మహిళా రిజర్వేషన్ కావటం ద్వారా, తనను అత్యధిక మెజారిటీతో ఎందుకు గొడవ జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ద్వారా గ్రామానికి కావలసిన నిధులు సమకరించి అభివృద్ధికి బాఅభివృద్ధికి బాటలు వేస్తానని అన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ చెకప్ క్యాంప్ శిబిరాన్ని

**ఆర్మూర్, డిసెంబర్ 20 (నినాదం) :** రోటరి క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో మల్లారెడ్డి మెడికల్ కాలేజి, ఇ.ఎన్.టి హాస్పిటల్ హైదరాబాద్ డా.శ్రీను నాయక్ సహకారంతో క్యాన్సర్ నిర్ధారణ శిబిరము, క్యాన్సర్ స్క్రీనింగ్ మమ్మోగ్రఫీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 21న ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మోర్తాడ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో నిర్వహించనున్ననట్లు తెలిపారు. మహిళలకు రొమ్ము గడ్డలకు, గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించస్తున్నట్లు ఈ పరీక్షలు బయట చేయిస్తే రూ.12000 తీసుకుంటారన్నారు. అలాంటి పరీక్షలు ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరంలో అవసరం ఉన్న వారికి ఉచితంగా చేస్తారని, ఇట్టి అవకాశాన్ని మోర్తాడ్ మండల మరియు సరిసర గ్రామ మహిళలు ఉపయోగించుకోగలరని కోరారు. అలాగే ఇ.ఎన్.టి (చెవి, ముక్కు, గొంతు) వైద్య పరీక్షలు డా? శ్రీమ నాయక్ వైద్య బృందం చే ప్రాథమిక దంత పరీక్షలు, ప్రజలకు బాల బాలికలకు అవసరం ఉన్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించబడుతాయన్నారు. ఇట్టి అవకాశాన్ని మోర్తాడ్ మండల , పరిసర గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ముత్యాల సునిల్ కుమార్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

# క్రీడలు మీ భవిష్యత్తుని తీర్చి దిద్దుకోవడానికి దోహదపడుతాయి

**బాల్కొండలో క్రీడా ప్రేమికులు ఇంకా క్రీడలు ఉన్నారు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



ఆర్మూర్, డిసెంబర్ 20 (నినాదం) : భీంగల్ మండల కేంద్రంలో భీంగల్ మండల 69 వ ఎస్జీఎఫ్ అంతర పాఠశాల క్రీడా పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని క్రీడాజ్యోతి ని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. భీంగల్ మండలంలో మండల స్థాయి క్రీడలను ఇంత గొప్పగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఇంట్లో పండుగ లాగా ఈ క్రీడోత్సవాలను జరుపడానికి కృషి చేస్తున్న అన్ని పాఠశాల ల ఉపాధ్యాయ బృందం , పీఈటీ బృందానికి అభినందనలు తెలిపారు. ఇప్పుడున్న కాలంలో డబ్బులు ఉంటే పెళ్లి చేయడం చాలా సులువు కానిఆర్థిక వనరులున్న అందరిని ఒక్కతాటి పైకి తీసుకోచ్చి క్రీడలను నిర్వహించి విజయవంతం చేయడం అంత సులువు కాదన్నారు. విద్యా సాగర్ రెడ్డి,రాజ్ కుమార్ ,మల్లేష్, లాంటి క్రీడా ప్రేమికులు ఉండటం వల్లనే ఇంకా క్రీడలు గొప్పగా నిర్వహిస్తున్నారన్నారు. క్రీడలు సజీవంగా ఉండటానికి మీ కృషి అభినందనీయమన్నారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో రాణించి రాష్ట్ర దేశ స్థాయిలో ఆడిన వాళ్ళు ఉన్నారు వారిని మీరంత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడలు అనేవి కేవలం ఫిట్ నెస్ కోసమే కాదు..జీవితంలో మనకు ఎదురు దెబ్బలు తగిలినపుడు వాటిని తట్టుకొని నిబ్బరంగా మనో ధైర్యంగా ఉండటానికి క్రిడలు ఉపయోగపడతాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజం..అన్నింటిని సమానంగా తీసుకోవాలి..అప్పుడే స్పోర్టింగ్ స్పీరిట్ విద్యార్థుల్లో అలవడుతుంది. తల్లుదండ్రులు కూడా మీ పిల్లలను చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రోత్సహించాలన్నారు. క్రీడలు మీ భవిష్యత్తు ని తీర్చిదిద్దుకోవడానికి దోహదపడుతాయన్నారు. క్రీడలు శారీరక దృఢత్వమ్ తో పాటు మానసిక ధైర్యాన్ని స్థిరత్వాన్ని ఇస్తాయని,మా కుటుంబంలో నేను, మా తండ్రి, చెల్లెలు అందరు జాతీయ స్థాయి క్రీడాల్లో పాల్గొన్నవారమేన్నారు. నిత్యము క్రీడలు ఆడటం వల్ల శరీరంలో రక్త ప్రసరణ మంచిగా జరిగి బ్రెయిన్ చురుగ్గా పనిచేస్తుంది. శరీరాన్ని మన అదీనంలో ఉంచుతుందన్నారు. క్రీడలు లాంటివి ఆడకపోవడం వల్ల యువత పెడత్రోవన పడుతూ గంజాయి లాంటి వ్యాసనాలకు అలవాటు పడుతున్నారన్నారు. ఇక్కడ ఉన్న క్రీడా అభిమానులు జాతీయ స్థాయి క్రీడలు నిర్వహిస్తే నా సహాయ సహకారాలు సంపూర్ణంగా అందిస్తానన్నారు. ఈ సందర్భంగా మార్చ్ ఫాస్ట్ లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెమెంటో బహుమతులు అందజేశారు.

# సృజనాత్మకతను ప్రతిబింబించిన స్మార్ట్ కిడ్జ్ ఇన్స్పైర్-2025

**అబ్బురపరిచిన బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు.**

**అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శన**

**ఇన్స్పైర్ -2025 ను ప్రారభించిన యువనేత తుమ్మల యుగంధర్**

**భవిష్యత్తులో సైంటిస్టులుగా మారి సమాజానికి సేవలు అందించాలి : తుమ్మల యుగంధర్**





**ఖమ్మం, డిసెంబర్ 20(నినాదం) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సైన్స్ ఇన్స్పైర్ సృజనాత్మకతను ప్రతిబింబించాయి. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ ఇన్స్పైర్లో ఎగ్జిబిట్స్ అబ్బురపరిచాయి. అణువు నుంచి అంతరిక్షం దాకా బాల సైంటిస్టుల సైన్స్ నమూనాలు వారిలో దాగివున్న సృజనకు దర్పణం పట్టాయి. విజ్ఞాన శాస్త్రంలోని భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఆరోగ్యం, రవాణా మార్గాలు, అంతరిక్షం, సూర్య కుటుంబం,ప్రజల జీవన విధానం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సోలార్ ఎనర్జీ, గ్లోబల్ వార్మింగ్, నదులు, అడవుల ప్రస్థానం తదితర విభాగాలలో 200 కి పైగా సైన్స్ నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. తాము ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ వివరాలను విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా వివరించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ఇన్స్పైర్లో హైడ్రో ఎలక్ట్రిక్ ఎనర్జీ ఎగ్జిబిట్ ను చింతనిప్పు అభయ్ కృష్ణ, కార్బన్ ప్యూరిఫికేషన్ ఎగ్జిబిట్ ను ఎం కార్తికేయ, రైన్ డిటెక్టర్ ను జి ఆద్య, వేస్ట్ మేనేజ్మెంట్ ఎగ్జిబిట్ ను పి పవిత్ర, థర్మల్ పవర్ స్టేషన్ ఎగ్జిబిట్ ను పి ప్రణీత శ్రీ, సాటిలైట్ కమ్యూనికేషన్ ఎగ్జిబిట్ ను హెచ్ .యశస్విని విశేషంగా ఆకట్టుకున్నాయి. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను టీ మనీష్, ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ఎగ్జిబిట్ ను బీ.రుత్విక్, హైడ్రోపోనిక్స్ ఎగ్జిబిట్ ను కే క్రాంతి సుదీక్ష, స్మార్ట్ అగ్రికల్చర్ ఎగ్జిబిట్ ను బి పునర్వి, గ్లోబల్ వార్మింగ్ ఎగ్జిబిట్ ను బి విశ్వకార్తిక్, వాటర్ కన్జర్వేషన్ ఎగ్జిబిట్ ను ఆర్ మోక్షిత్ కృష్ణ, గ్రీన్ ఎనర్జీ ఫ్యూషన్ టి. అభిరామ్ రెడ్డి, సోలార్ సిస్టం ఎగ్జిబిట్ ను ఎం దియ, డ్రిప్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను వీ నిహిత కుమార్, ఆర్గాన్ సిస్టం ఎగ్జిబిట్ ను బి యక్షిత్, ఎస్.కె జునైద్, నాచురల్ క్లమిటీస్ ఎగ్జిబిట్ ను ఎన్ జస్విన్ ప్రసాద్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ డి వేదాంశ, సోలార్ పవర్ ఇరిగేషన్ ఎగ్జిబిట్ ను కె సత్య వర్ధన్, ట్రాన్స్పోర్టేషన్ ఎగ్జిబిట్ ను డీకే . మూబిన్ అలీ, టైప్స్ ఆఫ్ పొల్యూషన్ ఎగ్జిబిట్ ను శ్రీకృతి , హేమాన్ష్, ఫుడ్ ఫ్రమ్ ఫామ్ టు టేబుల్ ఎగ్జిబిట్ ను వై ఆద్య, ఖమ్మం సిటీ ఎగ్జిబిట్ ను బి. నిహాల్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ ఎగ్జిబిట్ ను కె దక్షిణ్య, జాహ్నవి, ఎర్త్వేక్ అలారం ఎగ్జిబిటును ఎస్ శన్విక, పవర్ ప్లాంట్ ఎగ్జిబిట్ ను అనుషు మేఘన, అర్జున్ దేవ్, స్మార్ట్ సిటీ ఎగ్జిబిట్ ను ఎం. ప్రణవ్ తదితర ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత స్మార్ట్ కిడ్జ్ ఇన్స్పైర్ ను యువ నాయకుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగేందర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదిగి సమాజానికి సేవలు అందించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల లో అంత పెద్ద ఎత్తున సైన్స్ ఎగ్జిబిషన్లో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత 13 సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులతో సైన్స్ ఇన్స్పైర్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అంకితభావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మోతారపు శ్రావణి సుధాకర్, పైడిపల్లి సత్యనారాయణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ ఇన్స్పైర్ ను విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తిలకించి చిన్నారులకు అభినందనలు తెలిపారు.